అయిపోయాయి. సేవాక్షేత్రంలో పాండవులు కూడా మహావీరులై ముందుకు వెళ్తున్నారు. అలజడులను దాటటంలో తెలివైనవారు. అందరి చిత్రాలు అవే. దీనికి గుర్తుగానే పాండవులని లావుగా, ఎత్తుగా, బలంగా ఉన్నట్లు చూపిస్తారు. ఎందుకంటే స్థితి ఆవిధంగా ఉన్నతంగా గట్టిగా ఉంది. అందువలననే పాండవులని ఉన్నతంగా బలమైనవారిగా చూపించారు. ఆస్ట్రేలియా వారు చాలా దయాహృదయులు కూడా. భ్రమించే ఆత్మలపై దయాహృదయులై సేవలో ముందుకు వెళ్తున్నారు. వారు ఎప్పుడూ సేవ లేకుండా ఉండరు. బాప్‌దాదా పిల్లలు ముందుకి వెళ్ళే విశేషత గురించి సదా సంతోషిస్తారు. ప్రతీ బిడ్డ యొక్క ఉత్సాహ ఉల్లాసాల గురించి బాప్‌దాదాకి సంతోషంగా ఉంటుంది. ప్రతీ ఒక్కరు శ్రేష్ఠ లక్ష్యంతో ఎలా ముందుకి వెళ్తున్నారో మరియు తీసుకువెళ్తున్నారో అని సంతోషిస్తున్నారు. బాప్‌దాదా సదా విశేషతనే చూస్తారు. ప్రతీ ఒక్కరు ఒకరికంటే ఒకరు ప్రియమనిపిస్తారు. మీరు కూడా ఒకరినొకరు ఈ శ్రేష్ఠవిధితో చూస్తున్నారు కదా! ఎవరిని చూసినా కానీ ఒకరి కంటే ఒకరు ప్రియంగా అనిపించాలి. ఎందుకంటే తప్పిపోయి 5 వేల సంవత్సరాల తరువాత మరలా కలుసుకున్నారంటే ఎంత ప్రియమనిపిస్తారు! బాబాపై ప్రేమకి గుర్తు - బ్రాహ్మణాత్మలు అందరు ప్రియంగా అనిపించటం. ప్రతీ ఒక్క బ్రాహ్మణాత్మ ప్రియంగా అనిపించటం అంటే బాబాపై ప్రేమ ఉన్నట్లు. మాలలో ఒకరికొకరి సంబంధంలోకి బ్రాహ్మణులే వస్తారు కదా. బాబా అయితే విశ్రాంతిగా చూస్తూ ఉంటారు. కనుక బాబాపై ప్రేమ యొక్క గుర్తుని సదా అనుభవం చేసుకోండి. అందరూ బాబాకి ప్రియం అయితే మాకు కూడా ప్రియమే. మంచిది!

## సర్వ శ్రేష్ఠ క్రొత్త రచనకు పునాది - నిస్వార్ధ స్నేహం ...4-3-86

సర్వ స్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన శ్రేష్ఠాత్మల రచన చూసి సంతోషిస్తున్నారు. ఈ శ్రేష్ఠ లేదా క్రొత్త రచన విశ్వమంతటిలో సర్వశ్రేష్ఠమైనది మరియు చాలా ప్రియమైనది ఎందుకంటే ఇది పవిత్ర ఆత్మల యొక్క రచన. పవిత్రాత్మ అయిన కారణంగా ఇప్పుడు బాప్‌దాదాకి ప్రియమైనవారు మరియు మీ రాజ్యంలో అందరికి ప్రియమైనవారిగా అవుతారు. ద్వాపరయుగంలో భక్తులకి ప్రియమైన దేవాత్మలుగా అవుతారు. ఈ సమయంలో పరమాత్మకి ప్రియమైన బ్రాహ్మణాత్మలు మరియు సత్య, త్రేతాయుగాల్లో రాజ్యాధికారి, పరమ శ్రేష్ఠ దైవీ ఆత్మలు మరియు ద్వాపరయుగం నుండి ఇప్పుడు కలియుగం వరకు పూజ్య ఆత్మలుగా అవుతున్నారు. మూడింటిలో శ్రేష్ఠమైనది ఈ సమయంలో పరమాత్మకి ప్రియమైన బ్రాహ్మణుల నుండి ఫరిస్తా ఆత్మలుగా అవ్వటం. ఈ సమయం యొక్క శ్రేష్ఠత కారణంగానే కల్పమంతా శ్రేష్ఠంగా ఉంటున్నారు. ఈ అంతిమ జన్మలో కూడా శ్రేష్ఠ ఆత్మలైన మిమ్మల్ని భక్తులు ఎంతగా ఆహ్వానం చేస్తున్నారో చూస్తున్నారు. ఎంత ప్రేమతో పిలుస్తున్నారు. జడచిత్రాలని తెలిసినప్పటికీ కూడా శ్రేష్ఠాత్మలైన మీకు భావన ద్వారా పూజ చేస్తున్నారు, నైవేద్యం పెడుతున్నారు, హారతి ఇస్తున్నారు. డబల్ విదేశీయులు మా చిత్రాలకు పూజ జరుగుతుందని భావిస్తున్నారా? భారతదేశంలోనే బాబా యొక్క కర్తవ్యం నడిచింది అందువలనే బాబాతో పాటు మీ చిత్రం కూడా భారతదేశంలోనే ఉంది. మందిరాలు కూడా ఎక్కువగా భారతదేశంలోనే


Created by Universal Document Converter

తయారుచేస్తారు. మేమే పూజ్యాత్మలం అనే సంతోషం ఉంటుంది కదా! సేవ కొరకు నలువైపుల విశ్వంలో అనేక చోట్లకి వెళ్ళారు. కొంతమంది అమెరికా, కొంతమంది ఆఫ్రికా వెళ్ళారు కానీ ఎందువలన వెళ్ళారు? ఈ సమయంలో సేవ యొక్క సంస్కారం, స్నేహం యొక్క సంస్కారం ఉంది. సేవ యొక్క విశేషతయే స్నేహం. ఎప్పటి వరకు అయితే జ్ఞానంతో పాటు ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి ఉండదో అంతవరకు జ్ఞానం ఎవరూ వినరు.

డబల్ విదేశీయులైన మీరందరు బాబావారిగా అయ్యారంటే మీ అందరి పునాది ఏమిటి? బాబా యొక్క స్నేహం, పరివారం యొక్క స్నేహం, మనస్ఫూర్వకమైన స్నేహం, నిస్వార్ధ స్నేహం. ఈ స్నేహమే శ్రేష్ట ఆత్మగా తయారుచేసింది కనుక సేవ యొక్క మొదటి సఫలతా స్వరూపం స్నేహం. స్నేహంతో బాబా వారిగా అయిపోతే ఏ జ్ఞానం యొక్క వాక్యం అయినా సహజంగా, స్పష్టంగా తెలుస్తుంది. ఎవరైతే స్నేహంలో ఉండరో వారు కేవలం జ్ఞానాన్ని ధారణ చేసి ముందుకి వెళ్ళటంలో సమయం తీసుకుంటారు మరియు శ్రమ పడతారు కూడా. ఎందుకంటే వారి ఆలోచనలు ఎందుకు? ఏమిటి? ఎలా? అనే వాటిలో ఉంటాయి. స్నేహంలో లవలీనం అయిపోతే బాబా యొక్క ప్రతీ మాట స్నేహంగా అనిపిస్తుంది. ప్రశ్నలు సమాప్తి అయిపోతాయి. బాబా స్నేహం యొక్క ఆకర్షణ కారణంగా ప్రశ్న వేసినా అది అర్ధం చేసుకోవడానికి వేస్తారు. ఎవరైతే ప్రేమలో లీనమైపోతారో ఎవరిపై ప్రేమ ఉంటుందో వారు ఏమి మాట్లాడినా వారికి ఆ ప్రేమయే కనిపిస్తుంది కనుక సేవకి ముఖ్య ఆధారం స్నేహం. బాబా కూడా సదా పిల్లలని స్నేహంతో జ్ఞాపకం చేస్తారు. స్నేహంతో పిలుస్తున్నారు. స్నేహంతోనే సర్వ సమస్యలు దాటిస్తున్నారు. కనుక ఈశ్వరీయ జన్మ యొక్క బ్రాహ్మణ జన్మ యొక్క పునాదియే స్నేహం. స్నేహం పునాదిగా ఉన్న వారికి ఎప్పుడు కూడా ఏ విషయం కష్టంగా అనిపించదు. స్నేహం కారణంగా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉంటారు. బాబా శ్రీమతం ఏదైతే ఉందో అది మనం చేయాలి. చూస్తాము, చేస్తాము అంటే ఇది స్నేహి ఆత్మల లక్షణం కాదు. బాబా నాకోసం చెప్పారు, నేను చేయాలి ఇది స్నేహి, ప్రేయసి ఆత్మల స్థితి. స్నేహి ఆత్మలు అలజడితో ఉండరు. సదా బాబా మరియు నేను... మూడవవారు ఎవరూ లేరు. ఎలాగైతే బాబా ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా స్నేహి ఆత్మలు కూడా విశాల హృదయంతో ఉంటారు. చిన్న హృదయం ఉన్నవారు చిన్న చిన్న విషయాలలో అయోమయం అయిపోతారు. చిన్న విషయం కూడా పెద్దదిగా అయిపోతుంది. విశాల హృదయం ఉన్నవారికి పెద్ద విషయం చిన్నది అయిపోతుంది. డబల్ విదేశీయులందరు విశాల హృదయం ఉన్నవారు కదా! బాప్‌దాదా డబల్ విదేశీ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ఎంతో దూరదూరాల నుండి దీపపు పురుగులు దీపానికి బలి అయ్యేటందుకు చేరుకున్నాయి.పక్కా దీపపు పురుగులు.

Created by Universal Document Converter